క్లుప్తంగా

ఎస్సై ఉద్యోగం సాధించిన యువతికి సన్మానం



కొత్తగూడ: బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని యాదవ సంఘం మండల అధ్యక్షుడు గద్ద అశోక్ అన్నారు. ఎస్సై ఉద్యోగం సాధించిన మండలంలోని ఓటాయి గ్రామానికి చెందిన బొల్లబోయిన హేమలతను, ఆమె తల్లితండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వేణు, లింగన్న, మొగిళి, రాజమౌళి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

నెహ్రూసెంటర్: ప్రధాని మోదీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్‌మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు డిమాండ్ చేశారు. సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రైతాంగ జన జాగరణ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. అనంతరం ఎస్‌కేఎం జెండాను ఆవిష్కరించారు. జి.సత్రు, గుజ్జు దేవేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గునిగంటి రాజన్న, మేక వీరన్న, ముంజంపల్లి వీరన్న, మండల వెంకన్న పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి



తొర్రూరు: విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని సీఐ వై. సత్యనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో బాలికల భద్రత-చట్టాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ, కోఆర్డినేటర్ శ్రీ విద్య, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా మురళి



కేసముద్రం: కేసముద్రంస్టేషన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షుడిగా రావుల మురళి ఎన్నికైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ బాదావత్ సుమన్, ఉపాధ్యక్షులుగా దాస్యం లక్ష్మణ్, ఎలేందర్, బానోత్ నరేష్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ నవాజ్, కార్యదర్శులు భద్యా, కుమార్, కోశాధికారి వెలిశాల కమల్, అధికార ప్రతినిధి సేవల్, గౌరవ సలహాదారులు వోలం రమేష్, తేరాల వీరభద్రం, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ రషీద్‌ఖాన్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు బోడ విక్కి ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా రమణశర్మ



దంతాలపల్లి: మండలం కేంద్రంలో మంగళవారం బ్రాహ్మణ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పోలంపల్లి రమణశర్మ, మండల ఉపాధ్యక్షుడిగా అన్నవార్పుల ప్రసాద్‌శర్మ, కార్యదర్శిగా వరద రాజులుతోపాటు తదితరులు ఎంపికై నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ అఫిషియల్ ప్రొఫెషన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధకర్, గాయత్రి బ్రాహ్మణ సంఘం తొర్రూరు అధ్యక్షుడు బార్లగడ్డ సంపత్‌కుమార్, ఓలేటి లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా లక్ష్మణాచార్యులు



తొర్రూరు: బ్రాహ్మణ సంఘం మండల నూతన అధ్యక్షుడిగా ఓలేటి లక్ష్మణాచార్యులు నియమితులయ్యారు. మండల ఉపాధ్యక్షుడిగా వెన్నప్ప కృష్ణ మోహనశర్మ, ప్రధాన కార్యదర్శి రాజ పురోహిత్ కేవ్ సింగ్, ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్, నిర్వహన కార్యదర్శి శ్యామ్‌సుందర్, కోశాధికారి సుధీర్, కార్యనిర్వాహక కార్యదర్శి రాములు, కార్యవర్గ సభ్యులుగా రాకేష్, నర్సింహమూర్తి నియమితులయ్యారు.

అర్హులైన పేదలందరికీ 'గృహలక్ష్మి'

పెద్దవంగర: అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి రూ.3లక్షల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, అనురాధ, జూనియర్ అసిస్టెంట్ సోమన్న పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా మంగళవారం 77వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాయలం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల విద్యార్థులు జాతీయ పతాకాలతో వీధుల్లో తిరిగారు. క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందించి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. - సాక్షి నెట్‌వర్క్

మరిపెడ: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



మహబూబాబాద్: మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి..



మహబూబాబాద్ అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచందర్ రావు



మహబూబాబాద్ రూరల్: జెండా ఎగురవేసిన డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి





కురవి: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రఫీ



మరిపెడ రూరల్: డీఎస్ రవిచంద్ర..



మహబూబాబాద్ అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు



నెహ్రూసెంటర్: సీపీఐ కార్యాలయంలో..



నెల్లికుదురు: ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి..



తొర్రూరు: ఆర్‌డీఓ నరసింహారావు



కేసముద్రం: వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసిని



కురవి: జాతీయ జెండాతో చిన్నారి



కురవి: సీరోలు మండలం కాంపల్లి జీపీలో..



నర్సింహులపేట పీఏసీఎస్ కార్యాలయంలో..



గార్ల: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ శివాజీచౌహాన్



తొర్రూరు రూరల్: గుర్తూరు మోడల్ స్కూల్‌లో..



మహబూబాబాద్: జెండా ఆవిష్కరణలో ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ రాజేష్



పెద్దవంగర: జెండా ఆవిష్కరణ చేస్తున్న తహసీల్దార్ మహేందర్



బయ్యారం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ భద్రకాళి



కొత్తగూడ: జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ రమాదేవి



దంతాలపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉమామల్లారెడ్డి



డోర్నకల్: తహసీల్దార్ నాగభవాని, తదితరులు



మహబూబాబాద్: జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ నవీన్‌రావు



మహబూబాబాద్ రూరల్: మదర్సా ఇస్లామియా మిన్ హాజుల్ ఉలూంలో..



చిన్నగూడూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్



గూడూరు: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ అశోక్‌కుమార్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మర్రితండాజీపీ శివారు చెరువుముందుతండాలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత పాలకులు చేసిన అభివృద్ధి ఏంలేదని విమర్శించారు అనంతరం పలుతండాల నుంచి పార్టీలోకి చేరిన వారికి, ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, బీఆర్ఎస్ నాయకుడు నీలం దుర్గేష్, సర్పంచ్ గుగులోతు శశికళ, ఎంపీటీసీ దుబాకుల వెంకన్న, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ప్రైవేట్ విద్యార్థులతో పోటీ పడాలి

పెద్దవంగర: సర్కార్ బడుల్లో చదువుకునే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులతో పోటీపడేలా చదువుల్లో రాణించాలని హెచ్‌ఎం అల్లందాసు భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన దాత పాలకొండ లక్ష్మినర్సింహమూర్తి తన తల్లిదండ్రుల స్మారకార్థం గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన కొత్తగుట్ట విగ్నేష్‌కు రూ.5వేలు, కోట శివకుమార్‌కు రూ.3వేల నగదును అందజేశాడు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల సుధాకర్, ఎస్ఎంసీ చైర్మన్ సంతోష్, ఉపాధ్యాయులు రమేష్ కుమార్, రవి, శ్రీను, నర్సింహారావు, రత్నం, సంతోష్, శ్రీనివాస్, సునిత రాణి, రామతార, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతుల ప్రదానం

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో గల జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి, ఎన్నారై ఇంజామూరి రేణుక శ్రీనివాస్ నగదు బహుమతి అందజేసి సన్మానించారు. పెద్దముప్పారం ఉపాధ్యాయుల సంఘం తరఫున కూడా నగదు అందజేశారు. సర్పంచ్ హిమబిందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని పర్వతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ ధరంసోత్ నారాయణసింగ్ నగదు బహుమతి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాందాస్, సర్పంచ్ శ్యాం కుమార్, ఉపసర్పంచ్ అనిత పాల్గొన్నారు.



దంతాలపల్లి: ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎన్నారై

నెల్లికుదురు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1964–69 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 10వ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం



మాట్లాడుతున్న సోమయ్య

పెద్దవంగర: హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, రంగు రాములు గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమయ్య పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ఏలుబడిలో ఏ ఒక్కరి స్వేచ్ఛలేకుండా పోయిందని మండిపడ్డారు. ఎన్నికల్లో అనేక ప్రలోభాలకు చేపట్టి ఓటు హక్కును కాలరాస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల నిధుల కేటాయింపులో కోత విధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే సంక్షేమ పథకాల పేరిట హడావుడి చేస్తుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వడ్డెకొత్తపల్లి ఎంపీటీసీ ఝాన్సీరవి, తలారి సోమయ్య, జలగం ఆనంద్, ఉడత శ్యామ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో నీలి జెండా ఎగురవేస్తాం..


మరిపెడ రూరల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్‌ను బహుజనుల అడ్డాగా మార్చి నీలి జెండాను ఎగరవేస్తామని బీఎస్పీ డోర్నకల్ నియోజక వర్గ మహిళ కన్వీనర్ గుగులోతు పార్వతిరమేష్ నాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మండలం ఆనెపురం గ్రామంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గద్దెపై బీఎస్పీ జెండాను పార్టీ గ్రామ కన్వీనర్ చిత్రాల శిరీష ఆవిష్కరించారు. అనంతరం పార్వతిరమేష్, జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గం వెలమ, రెడ్డి దొరల కబంధహస్తాల్లో రాజకీయం, పరిపాలన తమ చెప్పుచేతల్లో పెట్టుకొని సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలను అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉంచుతున్నారన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ ప్రజలు ఐక్యమత్యంగా రాజ్యాధికారాన్ని సాధించుకోవడమే తక్షణ కర్తవ్యమని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు జినక కృష్ణమూర్తి, ఎడెల్లి అఖిల్, ప్రవీణ్, సువార్త, మంద మహేష్, ఉపేందర్, కొమిరె విజయ్, లింగ్యానాయక్, సూర్యానాయక్, వెంకటమ్మ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు

రేషన్‌కార్డులు ఇవ్వాలి

నెహ్రూసెంటర్: నూతన పింఛన్లు, రేషన్‌కార్డులు ప్రజలకు అందజేయాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో సీపీఐ పట్టణ సమితి సమావేశం నర్ర శ్రావణ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 17నుంచి 20వ తేదీ వరకు సంక్షేమం కోసం సమరం–వాక్ ఇన్ వార్డ్ పేరుతో వార్డుల్లో ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 21న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుమార్, నవీన్, వెంకన్న, శ్రావణ్, వీరన్న, చిరంజీవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

సంక్షిప్త సమాచారం

పరీక్ష ప్యాడ్ల అందజేత

గార్ల: ఏఐఎస్ఎఫ్ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో మండలంలోని మద్దివంచ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, తోకల ఉదయ్, అనిల్, హెచ్‌ఎం సీతారామ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు టవళ్ల పంపిణీ

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట ఉన్న ఆశభవన్ అనాథ ఆశ్రమం, వేల్పుల సత్యనగర్ కాలనీ దైవ కృప అనాథ ఆశ్రమంలో మంగళవారం సుమారు 50మంది విద్యార్థులకు అడ్డగట్ల నర్సయ్య జ్ఞాపకార్థం మానుకోట జిల్లా నేరడ గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ దంపతులు అడ్డగట్ల వీరన్న టవళ్లను పంపిణీ చేశారు.

గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

మరిపెడ రూరల్: ఇటీవల దరఖాస్తులు చేసుకున్న గృహలక్ష్మి లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నందిపాటి వెంకన్న, దుండి వీరన్న, రాజన్న, రమేష్, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఐగా అబ్దుల్ రహమాన్

నెల్లికుదురు: స్థానిక తహసీల్ కార్యాలయంలో ఆర్‌ఐగా అబ్దుల్ రహమాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ఆర్థికసాయం

తొర్రూరు రూరల్: ఉద్యోగం వస్తదో రాదో అని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విద్యార్థి రాజ్‌కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బొత్తలతండాలో మృతిడి కుటుంబాన్ని ఝాన్సీరెడ్డి పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.

టై, బెల్టుల పంపిణీ

గార్ల: మండలంలోని మద్దివంచ ప్రాథమిక పాఠశాలలో పిల్ల లక్ష్మయ్య జ్ఞాపకార్థం ఆయన మనుమడు నవీన్ మంగళవారం 30మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, టైబెల్ట్‌లను సర్పంచ్ కుసిని బాబూరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు లాలు, కిషన్ పాల్గొన్నారు.

నేడు ఆర్యవైశ్యుల ర్యాలీ

మహబూబాబాద్ రూరల్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో బుధవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నాళ్ల లక్ష్మీనరసింహారావు, ప్రధాన కార్యదర్శి వజినపల్లి అనిల్ కుమార్, కోశాధికారి పువ్వాడ హరిప్రసాద్ మంగళవారం తెలిపారు. ఉదయం 9:30 గంటలకు కోర్టు సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ (నర్సంపేట రోడ్డులోని) వరకు ర్యాలీ ఉంటుందన్నారు.

పైపుల పరిశీలన

కురవి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రాజోలు శివారు స్టేషన్‌గుండ్రాతిమడుగు గ్రామంలోని లిఫ్ట్ ఇరిగేషన్ పైప్‌లు ధ్వంసం కావడంతో నీటిపారుదల శాఖ ఏఈ నరేష్ మంగళవారం పైపులను పరిశీలించారు. భారీ వర్షాలకు ఎత్తిపోతల పథకానికి నీటిని సరఫరా చేసే పైపులు ధ్వంసం అయ్యాయి. కార్యక్రమంలో సర్పంచ్ పాల్తియా లాలు, రైతులు దీపక్, రాములు, సలేంద్ర శ్రీను, వీరన్న, వీరభద్రం, మాలోత్ సూర్యనాయక్, సోమయ్య పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ పట్టా అందజేత



మరిపెడ రూరల్: మండలంలోని తండధర్మారం గ్రామానికి చెందిన గుగులోతు కరంచంద్ ఎంబీబీఎస్ పట్టా పొందాడు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో వైద్య విద్యార్థులకు ఎంబీబీఎస్ పట్టా అందజేశారు.

సన్మానం

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన గాడ్దుల పుల్లయ్య, లలిత దంపతుల కుమారుడు సాయికిరణ్‌యాదవ్ హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదివి పట్టా తీసుకున్నాడు. ఈమేరకు మంగళవారం సాయికిరణ్, తల్లిదండ్రులను ఎంపీటీసీ అంబటి లక్ష్మీ, సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

గార్ల: జస్ట్ ఫర్ లివింగ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు గండి సీతారాం గీత దంపతులు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ జాదవ్, హనుమంతరావు, ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శ్రీనివాసరావు, మురళి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం



మహబూబాబాద్ అర్బన్: నిట్ ఫలితాల్లో మనోజ్‌కుమార్ ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణంగా ఉందని ప్రభుత్వ బాలుర పాఠశాల ఇన్‌చార్జ్ కేదాసు వాసుదేవ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని హస్తినపురం కాలనీ మంగళవారం మనోజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఆమనగల్ జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థిని గుగులోత్ శిరీష జాతీయ స్థాయి పోటీ పరీక్ష నిమ్ సెట్‌లో అత్యున్నత ర్యాంకు సంపాదించి నిట్‌లో మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ సీటు పొందింది. పాఠశాలలో శిరీషను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమెకు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్ రెడ్డి, సర్పంచ్ పూజారి మంగమ్మ వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, ఉపసర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.